సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 23: అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్ పల్లి క్యాంప్ కార్యాలయంలో అల్లాపూర్ డివిజన్‌కు చెందిన బెల్లం కొండ రమణయ్యకు రూ.1.10 లక్షలు, మూసాపేట డివిజన్‌కు చెందిన గాడి మనోహరి రూ.1.10 లక్షలు, కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన మేడిశెట్టి జ్యోతి రూ.1.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కృష్ణారావు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కష్ట కాలంలో ఉన్న పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం సాయం చేస్తుందని, అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన చేస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, బీఆర్ఎస్ శ్రేణులు,కాలనీవాసులు

వ్యాయామంతో శారీరక దృఢత్వం.. మానసిక ప్రశాంతత

కుత్బుల్లాపూర్, మార్చి 23 ఆహ్లాదకర వాతావరణంలో కాలనీ వాసులకు ఉపయోగపడేలా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్య వ్యాయామంతో మనం శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పొందుతామని బీఆర్ఎస్ పార్టీకి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 – జీడిమెట్ల డివిజన్ పరిధి రుక్మిణీ ఎస్టేట్ పార్క్ లో 11 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, రుక్మిణీ ఎస్టేట్స్ అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు నర్సింహులు, ప్రేమానందం, కోశాధికారి ప్రదీప్, సభ్యులు శంకర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, పార్టీ శ్రేణులు కుంట సిద్ధిరాములు, నగేష్ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు

మూసాపేట : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దోబీఘాట్ లోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కల్యాణానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, బాబురావు విచ్చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ : ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని శిల్పా బృందావనం కాలనీ కోదండ రాముల ఆలయ బ్రహ్మోత్సవాలు జరిగాయి. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీశ్ రావు, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెరపనేని సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

జీడిమెట్ల : బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆదివారం చింతల్ డివిజన్ రంగానగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవానికి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి జన్ను లక్ష్మణ్ రావు, కోశాధికారి సరోజ, సత్యనారాయణ, రాం ప్రసాద్, గుమ్మడి రామకృష్ణ, ఆనంద్,కరుణాకర్, ఎల్లప్ప, హన్మంత్ రావు, రాఘవులు, శాంత, పద్మజా రెడ్డి, దుర్గయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ : బాలాజీ నగర్ డివిజన్, మూసాపేట్ దోబీఘాట్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాలు జరిగాయి. ముఖ్య అతిథులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్ పూజలు చేశారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు ఎం.సుందర్, అంబటి శ్రీనివాస్, తూము జగదీశ్, రవి సింగ్, భాస్కరరావు, వెంకటేశ్, పెద్ద యాదయ్య, యాదగిరి, నరేశ్ బాబు, ఎన్ .జి. ఎస్. యాదయ్య, శంకర్, స్వామి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

సమస్యలు తెలుసుకుంటున్న మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్, మార్చి 23 : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు శంభీపూర్ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు వివరించి, పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన శంభీపూర్ కృష్ణ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

మాదాపూర్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని, తలసేమియా బాధితులకు రక్తదానం చేయాలని అనిద్య ఎవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ డాక్టర్ సాంబమూర్తి పెండ్యాల అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్థానికులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎండీ సాంబమూర్తి పెండ్యాల, డైరెక్టర్ సుష్మా పెండ్యాల విచ్చేసి రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

పర్యావరణ మార్పులతోనే వ్యాధులు

మాదాపూర్ : పర్యావరణ మార్పులతో వ్యాధులు వస్తున్నామని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. సాలిటర్ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్‌లో డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రజితరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం షుగర్20 క్లినిక్స్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగావైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఆకుకూరలు, ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గుడ్లు, తృణధాన్యాలు, డ్రైఫ్రూట్స్ తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు.

వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ శ్రీకాంత్

శిబిరంలో ఎత్తు, బరువు, రక్తపోటు,షుగర్, పల్స్, కిడ్నీ, లివర్ ఫంక్షన్ పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య శిబిర నిర్వాహకులు నీలవేణి, బష్వంత్ రెడ్డి, సౌజన్య, వంశీ, గణేశ్, శ్రీకాంత్, రంగారెడ్డి, బిందు,ప్రవంతి,స్థానిక నాయకులు ఉమకిషన్, చంద్రకళ, సంతోష్, నరేశ్, వెంకటేశ్, వంశీ, పాండు, చందు, అవినాశ్ పాల్గొన్నారు.

హైటెక్ సిటీ సమీపంలోని కోహినూర్ గేటెడ్ కమ్యూనిటీలో ఆదివారం సాయంత్రం మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు జరిగింది. వేడుకలో మతాలకు అతీతంగా అందరూ పాల్గొన్నారు.

అన్నమయ్యపురంలో..

మాదాపూర్ : అన్నమయ్యపురంలో అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ డా. శోభరాజు ఆధ్వర్యంలో ఆదివారం నృత్యప్రియ డాన్స్ అకాడమీ గురువు స్వప్న కృష్ణమోహన్ శిష్య బృందం కశ్వి, హన్షిత, జాన్వి, యశస్విని, నిత్య తేజస్వి, భవ్య, ఆద్య, హషిక, హంసిని, తన్వి, జోషిత, నిత్యశ్రీ, రుగ్వేద, శ్రేష్ఠ, చార్వి, కీర్తన, భావేశ్, లోకేశ్, యష్మిత్ ప్రదర్శన అలరించింది. కళాకారులకు శోభరాజు జ్ఞాపికలు అందజేశారు. శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామికి పూజలు చేశారు.

మార్కండేయ ఆలయానికి భూమి కేటాయించాలి

శేరిలింగంపల్లి : మార్కండేయ స్వామి దేవాలయ నిర్మాణానికి భూమిని కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి హైటెక్ సిటీ పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం వినతి పత్రం సమర్పించారు. శేరిలింగంపల్లి, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హఫీస్‌పేట్, సిద్దిక్ నగర్, అంజయ్య నగర్, అయ్యప్ప సొసైటీ, మణికొండ ప్రాంతాల పరిధిలోని 50 మంది పద్మశాలి సంఘం సభ్యులు విన్నవించారు.

హైటెక్ సిటీ పరిధిలో పద్మశాలి సమాజానికి మార్కండేశ్వర స్వామి దేవాలయం కోసం 1000 గజాల భూమిని శేరిలింగంపల్లి పరిధిలో పద్మశాలి సమాజానికి కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. హైటెక్ సిటీ పద్మశాలి అసోసియేషన్ అధ్యక్షులు రాపోలు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి స్వాతి రవికుమార్, సెక్రటరీలు కొండి రమేశ్, సుధాకర్, ప్రసాద్, గోశిక సుధాకర్, గంజి దుర్గా ప్రసాద్, వజ్రనారాయణ,డాక్టర్ దిలీప్, డాక్టర్ ప్రసాద్ శ్రీనివాస్, రచ్చ శ్రీనివాస్ శేరిపల్లి నరసింహ పుప్పాల బాలు, శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు కర్నాటి గీత సెక్రటరీలు సరిత, శ్రీలత ,వినోద కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, మార్చి 23 : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన జితేందర్ కుమార్ (27) ఆరు నెలల కిందట నగరానికి తన భార్య సంగీతతో కలిసి వచ్చాడు. సుభాష్‌నగర్‌లో ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నాడు. కుటుంబ అవసరాల కోసం ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో జితేందర్ కుమార్ 21న రాత్రి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చాడు. తన భార్యతో తాను ఎలుకల మందు ప్యాకెట్ చూపించి అప్పటికే తాగానని చెప్పడంతో భార్య హుటాహుటిన సూరారంలోని మల్లారెడ్డి దవాఖానాకు తీసుకెళ్లింది. చికిత్స పొందుతూ 22న మధ్యాహ్నం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కేజీ – రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 11, వంకాయ 18, బెండ 35, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 25, కాకర 45, బీర 30, క్యాబేజీ 10, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 21, కాలీఫ్లవర్ 18, దొండ 35, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్ రూట్ 17, క్యాప్సికం 35, ఆలుగడ్డ 23, కీరా 16, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ (1) 15, కందగడ్డ 60, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడి 30, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగ (1) 5 నుంచి 6, పచ్చి బఠానీ 40, పొప్పడి 40, పుట్ట గొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 140, కరివేపాకు 100గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

భగత్‌సింగ్ త్యాగం..అజరామరం

మూసాపేట : అల్లాపూర్ డివిజన్ , గాయత్రి నగర్ లో హిందూ వాహిని వారి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సభ్యులు , కాలనీ వాసులు

కేపీహెచ్‌బీ కాలనీ : జనసేన కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, సభ్యులు

మూసాపేట : అల్లాపూర్ డివిజన్ పరిధి గాయత్రినగర్‌లో ఆదివారం హిందూ వాహిని వారి ఆధ్వర్యంలో షహీద్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గాయత్రి నగర్ గాంధీ విగ్రహం వద్ద భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ మహనీయులు కలలు కన్న ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో చాందిప్ప శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, నారాయణ, సుదర్శన్ ముదిరాజ్, అభిషేక్, కుమారస్వామి, కృష్ణ, సీహెచ్ వెంకట్రామిరెడ్డి, జితేందర్, రాకేశ్ యాదవ్, సాయిచంద్, లడ్డు యాదవ్, వెంకటరెడ్డి, మురళీమోహన్, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, ప్రేమ్ కుమార్, వెంకట్ చారి పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 23 : కేపీహెచ్‌బీ కాలనీ జనసేన కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ చిత్రపటానికి స్థానిక నాయకులు, సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, మహేశ్, శంకర్, హనుమంత రావు, విశ్వేశ్వరరావు, సూర్య, కాంతి, శేఖర్, దేవ సహాయం, సుబ్బు పాల్గొన్నారు.

సర్దార్ షహీద్ భగత్ సింగ్ వర్ధంతి

జీడిమెట్ల : సర్దార్ షహీద్ భగత్‌సింగ్ వర్ధంతి నేపథ్యంలో ఆదివారం చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి విచ్చేశారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ నాథ్, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి.సత్యం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జెల్లా వెంకటేశ్, వై.జనార్దన్ రెడ్డి, డి. కృష్ణమూర్తి, మజ్జూరి శ్రీనివాస్, భాస్కరరావు, ఏ రాజిరెడ్డి, ప్రేమ్ కుమార్, బీసు వెంకటేశ్ గౌడ్, కె.శ్యామల, విద్యాదేవి పాల్గొన్నారు.

జీడిమెట్ల : చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో..

క్యాలెండర్ ఆవిష్కరణ

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 23: కూకట్‌పల్లి భారత వికాస్ పరిషత్‌లోని శ్రీ వేద దార్మిక సేవ సమితి ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సంపన్నుడుంబై వెంకటాచార్యులు గణించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్నీ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కొండపాక కృష్ణమాచార్య, అష్టావధాని కులాశేఖరాచార్యులు, సముద్రాల వేణుగోపాలాచార్యులు ఆవిష్కరణ చేసి, భక్తులందరికి ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ సీహెచ్.హనుమంత రావు, వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, సాధన నర్సింహా చార్యులు, సీహెచ్.కృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి సమగ్రాభివృద్ధికి కృషి

బాలానగర్, మార్చి 23 : ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం జాగృతి స్కైన్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసులు రోడ్డు వేయాలని, శానిటేషన్ సమస్య , వరద నీటి సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ దృష్టి కి తీసుకోవచ్చారు. దాంతో సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, శంకర్ రెడ్డి, విద్య, శ్రీనివాస్, శాలిని ప్రసాద్, దీక్షిత్, గౌరీశంకర్, విష్ణుప్రియ, ప్రశాంత్, వి జయ, మల్లేశ్ యాదవ్, రమణ పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నరసింహయాదవ్

చత్రిగడ్డ శివాలయ ప్రహరీ నిర్మాణం

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధి హస్మత్ పేట చత్రిగడ్డ శివాలయాన్ని కార్పొరేటర్ నరసింహ యాదవ్ బస్తీవాసులతో కలిసి సందర్శించారు. బస్తీవాసులు ఆలయానికి ప్రహరీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ శివాలయం ప్రహరీ నిర్మించేందుకు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బస్తీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, దామోదర్ వర్మ, గడ్డం నర్సింగరావు, రాజేశ్, మధుసూరి, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, చరణ్ సింగ్, కుల్దీప్ సింగ్, గణేశ్, మోహన్, శ్యాం సుందర్ పాల్గొన్నారు.

కోటగుట్ట పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం డివిజన్, చింతల్ చెరువు లాల్‌సాబ్‌గూడలోని కోటగుట్ట పెద్దమ్మ తల్లి ఆలయ 14వ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి చేయూత

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారంలోని నయాశ్రీ ఫౌండేషన్ అనాథాశ్రమానికి సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సైబేజ్ ఆశ ప్రోగ్రాం ద్వారా చే ఆశ్రమానికి 43 ఇంచుల టీవీ , 4 ఫ్యాన్లను ఆదివారం అందజేసింది. మ్యూజికల్ చైర్, పజిల్ గేమ్, కప్ అండ్ బాల్ ఆటలు ఆడించి, పండ్లు బిస్కెట్లను పంపిణీ చేసారు. ఫౌండేషన్ నిర్వాహకులు అనిల్‌రాజ్ తమ ఆశ్రమానికి చేయూత ఇచ్చిన కంపెనీ యాజమాన్యానికి ధన్యవాదములు తెలిపారు. సైబేజ్ కంపెనీ సీఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేశ్ , ఉద్యోగులు వెంకటేశ్, తిరుపతి, రామకృష్ణ, రమేవ్, సాయి ప్రసాద్, హేమ కుమార్, సంతోష్, జనార్దన్, వినేశ్, వర్షిత, ఐశ్వర్య, అనులేఖ, సౌజన్య పాల్గొన్నారు.